క్లుప్తంగా

అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

పెనుగంచిప్రోలు: గ్రామంలో వేంచేసియున్న శ్రీతిరుపతమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. సెలవుదినం కావడంతోపాటు పలు శుభకార్యాలు ఉండటంతో అమ్మవారి దర్శనానికి వివిధ జిల్లాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. భక్తులు అధికసంఖ్యలో తరలిరావడంతో ఆలయ క్యూలైన్లు, పరిసరాలు కిక్కిరిశాయి. వేకువజాము నుంచే భక్తులు పాలు, పొంగళ్లతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు మధ్యాహ్న సమయంతో మునేరు అవతల మామిడి తోటల్లో సేదతీరారు.

భక్తులకు మజ్జిగ పంపిణీ

గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీతిరుపతమ్మవారి ఆలయంలో వేసవి తీవ్రత దృష్ట్యా ఆదివారం భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈమజ్జిగ పంపిణీని గుంటూరుకు చెందిన యోగానంద శ్రీనివాసరావు సౌజన్యంతో ఏర్పాటు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో తిరుమలేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ

జగ్గయ్యపేట: ఎన్నికల నిర్వహణలో అత్యంత ముఖ్యమైన పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడంలో పోలింగ్‌కేంద్రాల అధికారుల పాత్ర కీలకమని పేట నియోజకవర్గ ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పీవో, ఏపీవోల శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయి. ఆర్‌ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాల్లో మరింత అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. బ్యాలెట్ యూనిట్ పనితీరుపై అవగాహన కల్పించారు. డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు, పీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.

వైభవోపేతంగా నాగేంద్రస్వామి పుట్ట తిరునాళ్ల

కంచికచర్ల : స్థానిక జుజ్జూరురోడ్డులోని నాగేంద్రస్వామి పుట్ట తిరునాళ్ల ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ తిరునాళ్లకు కులమతాలకతీతంగా హిందువులు, ముస్లింలు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పొంగళ్లు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. చిన్నారులకు చెవు పోగులు కుట్టించారు. ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు మూడువేల మంది భక్తులకు అన్న సమారాధన చేశారు. నాగేంద్రస్వామివారిని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచి వేల్పుల సునీత, నాయకులు నన్నపనేని నరసింహారావు, వేమా సురేష్‌బాబు, నంబూరు నరసింహారావు, ఉప్పు స్వామి, వేల్పుల శ్రీనివాసరావు, మంగినేని శ్రీనివాసరావు, గ్రంధి ఆదిత్య, వెంకట్రామయ్య పాల్గొన్నారు.

పోలింగ్ అధికారులదే కీలక పాత్ర : ఆర్‌ఓ

నందిగామ: ఎన్నికల రోజున పోలింగ్ కేంద్రాల అధికారులు(పీవో), అసిస్టెంట్ పోలింగ్ కేంద్రాల అధికారులదే(ఏపీవో) కీలకపాత్ర అని నందిగామ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.రవీంద్రరావు పేర్కొన్నారు. పట్టణంలోని కెవిఆర్ కళాశాల ఆవరణలో నందిగామ నియోజకవర్గంలోని 916మంది పీవోలు, ఏపీవోలకు ఆదివారం మాస్టర్ ట్రైనీలచే ప్రత్యేక శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ రవీంద్రరావు మాట్లాడుతూ పీవోలు, ఏపీవోలు ఈవీఎంలు స్వాధీనం చేసుకున్నప్పటి నుంచి పోలింగ్ పూర్తయి తిరిగి ఈవీఎంలు అప్పగించేంతవరకు అత్యంత బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హేమమాలిని, నందిగామ, చందర్లపాడు, కంచికచర్ల, వీరులపాడు తహసీల్దార్లు వై.సరస్వతి, జి.మురళీధర్, వి.సుస్వాగతం, కె.రాజాకిషోర్, డీటీ షేక్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే ఎస్టీలకు సముచిత స్థానం



జగ్గయ్యపేట అర్బన్: రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా బంజారా(లంబాడీ)లకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యతనిస్తూ వారి ఉన్నతికి కృషిచేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. స్థానిక కోదాడ రోడ్‌లోని బి కన్వెన్షన్‌లో ఆదివారం జరిగిన జగ్గయ్యపేట నియోజకవర్గ బంజారా(లంబాడీల)ఆత్మీయ సమావేశంలో విప్ ఉదయభాను మాట్లాడుతూ . ఎస్టీలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటుచేసి వారికి గుర్తింపునిచ్చామన్నారు. పేట పట్టణంలో రూ 2.50 కోట్లతో ఎస్టీ గురుకుల పాఠశాలను అభివృద్ధి చేశామని గుర్తుచేశారు. రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి బద్దూనాయక్, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్, మాజీ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఇంటూరి చిన్నా, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, మండల సమాఖ్య అధ్యక్షురాలు ధరావత్ శ్యా మల, ఏఎంసీ డైరెక్టర్ లాహోరి బాలమ్మ, సర్పంచి భూక్యా సీతమ్మ, ఎంపీటీసీ తేజావత్ హుస్సేనీ, నియోజకవర్గ బంజారా నాయకులు రూప్లా నాయక్, శ్రీరాములు నాయక్, రవీంద్ర నాయక్, సర్పంచ్‌లు, బంజారా నాయకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘననివాళి



అంబేడ్కర్‌కు నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతున్న విప్ ఉదయభాను



నందిగామలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, నాయకులు

జగ్గయ్యపేట అర్బన్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలస్ఫూర్తితో సామాజికన్యాయం అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంబేడ్కర్‌కు నిజమైన వారసుడని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. పట్టణంలోని మాలమహానాడు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ సంయుక్త ఆధ్వర్యంలో బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బలుసుపాడురోడ్ క్రిస్టియన్‌పేట, సత్యనారాయణపురం, రైతుబజారు వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు ఉదయభాను స్థానిక నాయకులతో కలిసి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా బీఆర్ అంబేడ్కర్ దేశంలోని అన్నివర్గాలకు చెందిన నాయకుడిగా నిలిచారని కొనియాడారు. అనంతరం మాలమహానాడు యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఉదయభాను ట్రాక్టర్ నడుపుతూ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. అంబేడ్కర్‌కు నివాళులర్పించిన వారిలో కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఇంటూరి చిన్నా, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, స్థానిక నాయకులు గెంటేల భాగ్యలక్ష్మి,, అల్లూరి భాస్కర్, ముత్యాల జార్జి, పణితి విజయకుమార్, గోగుల వెంకయ్య, గూడపాటి శ్రీనివాస్, రుంజ నాగయ్య యూత్ సభ్యులు ఉన్నారు.

పేట తహసీల్దార్ కార్యాలయంలో..

పేట తహసీల్దార్ కార్యాలయంలో బీఆర్ అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి.వెంకటేశ్వర్లు, ఏఈఆర్‌వో శేషగిరి, పెనుగంచిప్రోలు, వత్సవాయి తహసీల్దార్లు అమ్మాజీ, సూర్యారావు, సూపరింటెండెంట్ నాగరాజు, ఆర్ఐ ఆనంద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో న్యాయమూర్తి ఎస్.శ్రావణి ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. దేశ ప్రజలకు అంబేడ్కర్ అందించిన సేవలను కొనియాడారు. నివాళులర్పించినవారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపాగ కాంతారావు, ఉపాధ్యక్షుడు యలమంచి రాజేంద్రప్రసాద్, కోశాధికారి ఆంజనేయులు, ఏజీపీ టీఎల్.నరసింహారావు, న్యాయవాదులు దాసరి నాగేశ్వరరావు, వై.ధనుంజయ, ఎం.గోపీనాథ్, శోభాతోరణి, దాసరి వెంకట కృష్ణ, బీడీ.రాజు, ఓర్సు వెంకటరాజు, ఆలేటి కిషోర్ ఉన్నారు.

జగ్గయ్యపేట మండలంలో..

జగ్గయ్యపేట: మండలంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనుమంచిపల్లిలోని అంబేడ్కర్ విగ్రహానికి గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాతంగి వెంకటేశ్వర్లు, కుందవరపు సుబ్బారావు, పానుగంటి నాయుడు పూలమాలలువేసి నివాళులర్పించారు. మల్కాపురం, అగ్రహారం గ్రామస్తులు అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

పెనుగంచిప్రోలులో ...

పెనుగంచిప్రోలు: ప్రపంచమే గర్వించదగిన మేధావి అంబేడ్కర్ అని నెడ్‌క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ వేల్పుల రవికుమార్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక తూర్పుబజారులోని మూడు విగ్రహాల సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. రవికుమార్ మాట్లాడుతూ సామాజికంగా , సాంస్కృతికంగా, రాజకీయంగా భారతీయ సమాజ పునర్నిర్మాణానికి అంబేడ్కర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. అంబేడ్కర్‌కు నివాళులర్పించినవారిలో సర్పంచి వేల్పుల పద్మకుమారి, పూసల కార్పొరేషన్ డైరక్టర్ చేని కుమారి, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్‌కార్యదర్శి పంద్రకోల శ్రీనివాసరావు ఉన్నారు.

డౌన్‌సెంటర్‌లో..

అంబేడ్కర్ ఆశయాలు నేటియువతకు మార్గదర్శకం కావాలని పలువురు వక్తలు సూచించారు. స్థానిక డౌన్ సెంటర్‌లో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో బీఆర్ అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముచ్చింతాల సచివాలయ ఆవరణలో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచి జక్కులూరి రాంబాబు, ఎంపీటీసీ సభ్యురాలు బేరోతుల నాగమణి, నాయకులు గుజ్జర్లపూడి వడ్డీకాసులు, గోనెల శివ తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో..

నందిగామ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలను నందిగామ నియోజకవర్గవ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఆర్డీవో రవీంద్రరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేడ్కర్ ఎనలేని సేవలందించారని కొనియాడారు. బార్ అసోసియేషన్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి అసోసియేషన్ అధ్యక్షుడు నండ్రు బాబు విద్యాసాగర్, న్యాయవాదులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.

వత్సవాయి మండలంలో..

వత్సవాయి : మండలంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. చిట్టేల ప్రధానసెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి జెడ్పీటీసీ యేశపోగు దేవమణి, యేశపోగు శ్రీనివాస్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కొలికపోగు వెంకటేశ్వర్లు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. మక్కపేట, వత్సవాయి, మంగొల్లు గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాల వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామస్తులు నివాళులర్పించారు. సచివాలయ కన్వీనర్లు ప్రశాంత్, సందీప్, సరేశ్వరరావు, జక్రయ్య పాల్గొన్నారు.

పరిటాలలో..

కంచికచర్ల : పరిటాల సచివాలయం వద్దనున్న అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ అరుణకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా బీఆర్ అంబేడ్కర్ ఎనలేని సేవలందించారని కొనియాడారు. అంబేడ్కర్‌కు నివాళులర్పించినవారిలో పరిటాల సర్పంచి యద్దనపూడి ఆనందజ్యోత్స్న, సచివాలయ కన్వీనర్ చింతా రవీంద్రనాథ్, మాజీ సర్పంచి వల్లెపు సాంబ, ఏఎంసీ మాజీ చైర్మన్ మార్త రజినీ, నాయకులు యద్దనపూడి విజయారావు, మార్త శ్రీనివాసరావు, వేముల శ్రీకర జీవరాజు, వేముల నాగరాజు, జాన్ బాబు ఉన్నారు.

బైక్ ర్యాలీ..

అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని కంచికచర్లలోని అంబేడ్కర్‌నగర్, సంజీవ్‌నగర్‌కు చెందిన అంబేడ్కర్ యూత్ కమిటీసభ్యులు 200బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. బీఆర్ అంబేడ్కర్‌కు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఎంపీటీసీ సభ్యులు బర్రె ఉదయ్ కిరణ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వీరులపాడు మండలంలో..

వీరులపాడు: పెద్దాపురం గ్రామ సచివాలయంలో బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ కోటేరు లక్ష్మి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచి నిప్పులపల్లి శాంతమ్మ, ఉప సర్పంచి బవిరిశెట్టి లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ ఆవుల ప్రసాద్, మాజీ చైర్మన్ కోటేరు సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా జుజ్జూరులో బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి సర్పంచి రమావత్ కోటి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉప సర్పంచి పసుపులేటి సాయిబాబు, పీఏసీఎస్ చైర్మన్ పూలా రాంబాబు, వైస్ ఎంపీపీ షేక్ నాగుల్‌మీరా, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహనీయుడు అంబేడ్కర్..

కంచికచర్ల : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతిని స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. అనంతరం అంబేడ్కర్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ అరుణకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్‌కు నివాళులర్పించినవారిలో ఎంపీపీ షేక్ మలక్ బషీర్, సర్పంచి వేల్పుల సునీత, పార్టీ మండల కన్వీనర్ నన్నపనేని నరసింహారావు, దేవరకొండ గురవయ్య, ఎంపీటీసీ సభ్యులు మాడుగుల శంకర్, వేల్పుల రమేష్, వేల్పుల శ్రీనివాసరావు, దేవిరెడ్డి విఘ్నేశ్వరరావు, అమర్లపూడి యోహాన్, నారిశెట్టి శ్రీనివాసరావు, షేక్ షఫాతుల్లా, కావాటి రాంబాబు, తంగిరాల సృజినీకుమార్, చట్టి రవీంద్ర, గ్రంధి వెంకటేశ్వరరావు ఉప్పు స్వామి ఉన్నారు.

గొప్ప ప్రజాస్వామికవాది అంబేడ్కర్

నందిగామ టౌన్: సాంఘిక సంస్కరణల కార్యరంగం, రాజకీయ, ప్రభుత్వాధికార వ్యవస్థల్లో ఎన్నో చట్టాలు.. ప్రజాస్వామిక విలువలను ప్రవేశపెట్టిన మహోన్నత ప్రజాస్వామికవాది డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు.

స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ భారతదేశాన్ని పటిష్టమైన ప్రజాస్వామిక దేశంగా రూపొందించడంలో అంబేడ్కర్ కీలకపాత్ర పోషించారన్నారు. అంబేడ్కర్‌కు నివాళులర్పించినవారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, నాయకులు నెలకుదిటి శివనాగేశ్వరరావు, కొమ్ము విజయరాజు, షేక్ సైదా, మన్నెం దాసు, షేక్ సుభానీ, షేక్ జాఫర్, పిల్లి జయరాజు, షేక్ యాకుబ్ అలీ, అనుమోలు సారధి, అద్దంకి మణిబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళిత చైతన్య వేదిక ఆధ్వర్యంలో..

స్థానిక గాంధీసెంటరులో దళిత చైతన్య వేదిక, స్నేహ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే జగన్‌మోహనరావు ముఖ్యఅతిథిగా హాజరై బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ దళిత చైతన్య వేదిక, స్నేహ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏటా అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కన్నెగంటి సజ్జనరావు, పెసరమల్లి శేఖర్, జయరాజు, నాయకులు నెలకుదిటి శివనాగేశ్వరరావు, వైఎస్ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.



అనుమంచిపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్, నాయకులు



నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



జుజ్జూరులో నివాళులర్పిస్తున్న సర్పంచ్, నాయకులు



పేటలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న జడ్జి శ్రావణి, న్యాయవాదులు



నందిగామలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున ఆర్డీవో రవీంద్రరావు



చిట్టేల సెంటర్లో నివాళులర్పిస్తున్న యేశపోగు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు



కంచికచర్లలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్, సురేష్ తదితరులు



పెనుగంచిప్రోలులో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వేల్పుల రవికుమార్, పద్మకుమారి, గ్రామస్తులు



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న పేట ఆర్‌వో వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు

జగన్‌పై దాడివెనుక చంద్రబాబు హస్తం

విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొలేకనే టీడీపీ అధినేత చంద్రబాబు హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. అందుకు విజయవాడలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడి చేయడమే నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని నిరసిస్తూ ఆదివారం జగ్గయ్యపేట పట్టణంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. నెడ్‌క్యాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజున్నీసా, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఇంటూరి చిన్నా, పెనుగంచిప్రోలు సర్పంచి వేల్పుల పద్మకుమారి, పార్టీ రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి బద్దూ నాయక్, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలులో..

పెనుగంచిప్రోలు: జగన్‌మోహన్‌రెడ్డిపై దాడికి నిరసనగా నెడ్‌క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ వేల్పుల రవికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. సర్పంచి వేల్పుల పద్మకుమారి, పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి, వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ కార్యదర్శి పంద్రకోల శ్రీనివాసరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



నిరసన ర్యాలీలో పాల్గొన్న ఉదయభాను దంపతులు, వేల్పుల రవికుమార్, నాయకులు, కార్యకర్తలు

సీఎంపై దాడి హేయమైన చర్య ..

సీఎం జగన్‌కు వస్తున్న ప్రజాస్పందన చూసి తట్టుకోలేకనే రాళ్లతో దాడి చేయించారని మైనింగ్ కార్పొరేషన్ డైరక్టర్ బత్తుల రామారావు, ట్రేడ్ యూనియన్ మండల కన్వీనర్ దేరంగుల శ్రీనివాసరావు, ఏఎంసీ డైరక్టర్ తమ్మిశెట్టి సోమయ్య ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు.

నిందితులపై చర్యలకు డిమాండ్ ..

వీరులపాడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడికి పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలని ఎంపీపీ కోటేరు ఆదిలక్ష్మి ఆదివారం డిమాండ్ చేశారు.

కూటమి వైపు ప్రజలు లేరు

ఎమ్మెల్సీ అరుణకుమార్

పరిటాల(కంచికచర్ల) : వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు జగనన్న ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు సూచించారు. మండలంలోని పరిటాలలో గ్రామ సచివాలయ మండల కన్వీనర్ చింతా రవీంద్రనాథ్ గృహంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో ఆదివారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామాల్లో రూపురేఖలు పూర్తిగా మారాయని వివరించారు. ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నందిగామ ఎమ్మెల్యేగా డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)ల విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. టీడీపీ ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. నందిగామ ఏమైనా మహానగరమా అభివృద్ధి చేయడానికి అని కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య అనటం సిగ్గుచేటన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిపై వైపు ప్రజలు లేకపోవడంతో మాజీఎమ్మెల్యే తమపార్టీపై అవాకులుచెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. సమావేశంలో ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, సర్పంచి యద్దనపూడి ఆనందజ్యోత్స్న, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు నన్నపనేని నరసింహారావు, వేమా సురేష్‌బాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ మార్త రజిని, నాయకులు మార్త శ్రీనివాసరావు, పరిటాల రాము, వేల్పుల రమేష్, యద్దనపూడి విజయారావు, వేముల నాగరాజు, జాన్‌బాబు, జమలయ్య, ఏసుబాబు, నరసింహారావు పాల్గొన్నారు.

నందిగామను అభివృద్ధిపథంలో నడిపా

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: సమర్థులకు ఓటేసి ఎన్నుకుంటే నియోజకవర్గ అభివృద్ధితోపాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని నందిగామ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వెనుక రోడ్డు, అంకమ్మ అమ్మవారి ఆలయం, వేపల తోపు, ట్రావెలర్స్ బంగ్లా తదితర ప్రాంతాలలో ఆదివారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత అంకమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇంటింటికీ వెళ్లి తనను గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు మాట్లాడుతూ నందిగామను ఈ ఐదేళ్లలో అభివృద్ధికి చిరునామాగా మార్చామని తెలిపారు.ప్రచారంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, వార్డు కన్వీనర్ నల్లాని కొండలరావు, నాయకులు గుడివాడ సాంబశివరావు, నాదెండ్ల నరేంద్ర, చిరుమామిళ్ల చైతన్యకుమార్, నెలకుదిటి శివనాగేశ్వరరావు, మన్నెం దాసు, ఈదా వెంకటరెడ్డి, కేటీ వెంకటేశ్వరరావు, షేక్ జాఫర్, వడ్డెల్లి శ్రీను, బండారు శేషు, వినుకొండ రామారావు, షేక్ ఫాతిమా, పోతురాజు, దొంతిమాల చంద్రశేఖర్, బాపట్ల సాంబయ్య, షేక్ మున్నా, వేణుగోపాలరావు, సాంబ, పబ్బరాజు జగన్, కార్యకర్తలు పాల్గొన్నారు.



నందిగామలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు

వైఎస్సార్ సీపీలో 200 మంది చేరిక

గండ్రాయి(జగ్గయ్యపేట): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనకు మెచ్చి టీడీపీ నుంచి రోజురోజుకు వైఎస్సార్‌సీపీలోకి వలసలు పెరుగుతున్నాయని ప్రభుత్వవిప్ సామినేని ఉదయబాను పేర్కొన్నారు. గండ్రాయిలో 200 మంది టీడీపీ కార్యకర్తలు ఆపార్టీని వీడి సీనియర్ రాజకీయ నాయకుడు నందిగామ సమితి మాజీ అధ్యక్షులు కనపర్తి శేషగిరిరావు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఉదయభాను పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ విజయానికి కృషిచేయాలని కోరారు. సర్పంచి కొత్తపల్లి లూర్దు మేరి, గ్రామ పార్టీ కన్వీనర్ కనపర్తి ప్రసాద్, గ్రామ నాయకులు నారసాని రాంబాబు, యలమందరావు, రాచకొండ రాజు, బండి రాజు, కొరివి శ్రీను, కర్నె గమయ్య, గుమ్మ వెంకటేష్, కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి చిన్నా పాల్గొన్నారు.



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఉదయభాను

కంచికచర్లలో 60కుటుంబాలు..

కంచికచర్ల : స్థానిక అరుంధతీనగర్, గోకరాజుపల్లి కాలనీలకు చెందిన 60కుటుంబాలు టీడీపీ నుంచి ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి పార్టీ పట్టణ కన్వీనర్ వేమా సురేష్‌బాబు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్, ఎంపీటీసీ సభ్యుడు మధుబాబు, సామ్యేలు, మాడుగుల అంజిబాబు, మోగులూరు జగన్‌మోహనరావు పాల్గొన్నారు.

ఉరుసు ఉత్సవాలకు తరలిన ముస్లింలు

కంచికచర్ల : చందర్లపాడు మండలం తుర్లపాడులో కొలువై ఉన్న బడే హజరత్ దర్గా ఉరుసు ఉత్సవాలకు తరలివెళ్తున్న ఎడ్లబండ్లను నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు మున్నేటి తీరాన ఆదివారం ప్రారంభించారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన ముస్లింలు బండెనెక బండికట్టి వరుసగా ఉత్సవాలకు తరలివెళ్లారు ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ ముస్లింలు ఉర్సు ఉత్సవాలకు వెళ్లేందుకు హిందువులు ఎద్దుల బండ్లను ఉచితంగా ఇస్తారని, వారితోపాటే ఉత్సవాలలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ ఉరుసు మహోత్సవంలో పాల్గొనేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచేగాక మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లోని పెండ్యాలకు చెందిన ముస్లిం సంతతి భారీసంఖ్యలో తరలివస్తుండటం అభినందనీయమన్నారు. ఉరుసు ఉత్సవాలకు తరలివెళ్తున్న వారికి మున్నేటి తీరాన ఎంపీపీ షేక్ మలక్‌బషీర్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు వాటర్ బాటిళ్లు ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు చేతులమీదుగా పంపిణీ చేయించారు. ఉరుసు ఉత్సవాలకు తరలివెళ్తున్న ఎడ్లబండ్లను తిలకించేందుకు భారీసంఖ్యలో జనం తరలివచ్చారు.

కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, ఎంపీటీసీ సభ్యులు షేక్ బడేహజరత్, వైఎస్సార్‌సీపీ నాయకులు జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షేక్ గౌసపాషా, సయ్యద్ అహ్మద్, షేక్ పీర్‌సామియా, షేక్ చాన్‌బహదూర్, వేల్పుల రమేష్, ఫయింపాష, అబ్దుల్‌కరీం, ఖాజాపాషా, పరిటాల వీరభద్రరావు, పరిటాల రాము పాల్గొన్నారు.



పెండ్యాలలో ఎడ్లబండ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహన్‌రావు